నవభూమి
హైదరాబాద్
18 ఫిబ్రవరి,2025 మంగళవారం|పేజిలు:10
www.epaper.navabhoomi.in

# కొత్త రేషన్ కార్డులు

## ❑ అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి-** తెలంగాణలో నూతన రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాల్సిందే అని సీఎం స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి... ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈరోజు (సోమవారం) సీఎం రేవంత్ రెడ్డి సివిల్స్ సప్లైస్ శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సివిల్ సప్లైస్‌కు సంబంధించిన ఉన్నతాధికారులతో పాటు ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో కీలకమైన ఆదేశాలు జారీ చేశారు సీఎం. వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుకు అవసరసమైన ఏర్పాట్లను వెంటనే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో త్వరితగతిన ఈ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. అందులో ప్రధానంగా ఉమ్మడి ఏడు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల కోడ్ లేదు. ఈ మూడు జిల్లాల్లో వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. దీంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమఘ్నమై ఉన్నారు. గత జనవరి 26నే ప్రతిష్టాత్మకమై నాలుగు పథకాలను ప్రారంభించింది సర్కార్. అందులో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిర ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం చుట్టింది. అందుకోసం గ్రామాల వారీగా ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకున్నారు. జాబితాలను సిద్ధం చేయగా.. ఈలోపే జనవరి 29 ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ వచ్చింది. దీంతో రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలకు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ క్రమంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు బ్రేక్ పడినట్లైంది. అయితే కోడ్ లేని మూడు జిల్లాలో రేషన్ కార్డులను జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేసింది. దీంతో రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే గ్రామాల వారీగా జాబితాలు సిద్ధం అయ్యాయి. ఇది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం పెద్దలు చెబుతున్నారు. ఎన్నికల కోడ్‌తో రేషన్ కార్డుల జారీ నిలిచిపోవడంతో ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్న పరిస్థితి. దీనిపై కూడా ఈరోజు సమీక్షలో మాట్లాడిన సీఎం.. ప్రజలు మళ్లీ దరఖాస్తులు చేసుకోకుండా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మొత్తానికి కోడ్ అమలులోనే మూడు జిల్లాలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుకానుంది

# సీఎం రేవంత్ రెడ్డి టీ20 ఆడేది డబ్బు సంచుల కోసమే: ఎమ్మెల్యే హరీశ్ రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఇవాళ (సోమవారం) రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. అన్నీ జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల వద్ద కేసీఆర్‌కు పాలాభిషేకం చేస్తూ అభిమానాన్ని తెలియజేస్తున్నారు. టపాసులు కాలుస్తూ, స్వీట్లు తినిపించుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ అగ్రనేతలు సైతం కేసీఆర్‌కు పుట్టినరోజు విషెస్ చెబుతున్నారు. పుణ్య క్షేత్రాలకు వెళ్లి కేసీఆర్ పేరు మీద పూజలు చేయిస్తున్నారు. కాగా, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా కేసీఆర్‌కు శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ భవన్ వద్ద నిర్వహించిన సమావేశంలో మీడియాతో హరీశ్ రావు మట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటే ఒక భావోద్వేగం. పదవుల కోసం తెలంగాణ ఉద్యమం చేస్తున్నారని నాటి నాయకులు కేసీఆర్‌ను విమర్శించారు. టీడీపీ నుంచి వచ్చిన మూడు పదవులకూ రాజీనామా చేసి ప్రొఫెసర్ జయశంకర్‌తో కలిసి ఆయన నడిచారు. కేసీఆర్‌ను వ్యక్తిత్వ హననం చేయాలని చూశారు.

# ఆకుల సతీశ్‌కు బెదిరింపులు

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 17:(నవ భూమి ప్రతినిధి)** మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధాన అనుచరుడి రౌడీయిజం ప్రభుత్వ భూమి కబ్జా చేసారని ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్ ను చంపేస్తామని ఫోన్ లో వార్నింగ్ ఇస్తున్న కుత్బుల్లాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్ సోదరుడు మహేష్ యాదవ్ జేక్ శేఖర్ యాదవ్, సోదరుడు మహేశ్ యాదవ్ బాచ్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆకులు సతీష్ తెలిపారు.



# డోర్నకల్ ఎమ్మెల్యేపై కేసు నమోదు

**హైదరాబాద్-నవభూమి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఓ భూమి వివాదంలో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్‌నాయక్‌పై కేసు నమోదైంది. రాంచందర్‌నాయక్ సూర్యాపేటలో వైద్యుడిగా ఉన్న సమయంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో సర్వే నెం.356లో 1000 గజాల స్థలాన్ని 2010 సంవత్సరంలో కొనుగోలు చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన గుండపనేని లక్ష్మీనర్సింహారావు అదే ప్రదేశంలో సర్వే నెం.232లోని 50 గుంటల స్థలం కొనుగోలు చేశాడు. ఈ సర్వే నెం.232, 356లోని భూమి విషయంలో రామచందర్‌నాయక్, లక్ష్మీనరసింహారావుల మధ్య 2015 నుంచి వివాదం నెలకొంది. రాంచందర్‌నాయక్ 1000 గజాలు తనదేనని అంటుండగా.. లక్ష్మీనరసింహారావు మాత్రం ఈ స్థలం మొత్తం తనదేనని, విక్రేత డాక్యుమెంట్లు సైతం రద్దు చేయించానని వాదిస్తున్నారు. కాగా సూర్యాపేటలోని 356 సర్వేనెంబర్‌లో ఉన్న 1000 గజాల స్థలాన్ని విక్రయించేందుకు ఈ ఏడాది జనవరి 8వ తేదీన రాంచందర్‌నాయక్ స్థలాన్ని చదును చేయిస్తున్న క్రమంలో సూర్యాపేటకు చెందిన కొంతమంది అడ్డుకున్నారు.

# ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల

## ❑ రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని సీఎం ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి-** ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్? రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు నీటికి తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు. నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణజలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. టెలీమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు.

టెలీ మెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలిమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.



## విద్యుత్ షాకుతో బాలుడు మృతి



**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** కైసర్ నగర్ కు చెందిన ఎజాజ్ (13) సంవత్సరాలు, అరబి పాఠశాలలో చదువుతుఇంట్లోనే ఉంటాడు. సోమవారం సాయంత్రం 4:00 గంటలకు అతని ఇంటి పక్కన కైజర్ నగర్‌లోని డబుల్ బెడ్‌రూమ్ సమీపంలోని కొత్త కన్‌స్ట్రక్షన్ షట్టర్) ఉన్న కొత్త కన్‌స్ట్రక్షన్ షట్టర్‌కి వెళ్లి, అక్కడ విద్యుత్ వైర్లను గమనిస్తూ కట్టింగ్ ప్లే యర్ తో కత్తిరించడంతో అతను విద్యుత్ షాక్ తో క్రిందపడి చనిపోయాడనిసూరారం పోలీస్ వారు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు

## శ్రీశ్రీశ్రీ గొల్లకేతమ్మ బలిజెడలమ్మ సమేత మల్లికార్జున స్వామివారి కళ్యాణం



**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ లో ఈరోజు శ్రీశ్రీశ్రీ గొల్లకేతమ్మ బలిజెడలమ్మ సమేత మల్లికార్జున స్వామివారి ఆలయంలో జరిగిన కళ్యాణము జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ నాయకు లుశంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మల్లికార్జున స్వామి వార్ల జాతర మరియు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉన్నాను.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, కొర్ర శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ జితయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, 27వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్, నాయకులు కొర్ర రవీందర్, గాలి అనిల్ స్థానిక నాయకులు, అలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు శుభాకాంక్షలు




**హైదరాబాద్, ఫిబ్రవరి17, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

## ప్లానింగ్ శాఖ రూపొందించిన పుస్తకాన్ని రాష్ట్ర సచివాలయంలో ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి–** రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రూపొందించినపుస్తకాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్, ప్లానింగ్ డైరెక్టర్ షేక్ మీరా తదితరులు ఉన్నారు

# కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 17, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ చిత్తారమ్మ ఆలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ (యూనియన్లకు అతీతంగా) అధ్యక్షులుగా ఎర్రయాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికి సంక్షేమ పథకాలు అందజేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావును కలిశారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పివి నాగరాజు కుమార్, కిషోర్ చారి, సలహా దారులు మధు సూదనాచారి, ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్, కోశాధికారిగా బెల్లం శంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా శ్రీరామ్, ధనుంజయ్ చారి, ఆనందరావు, జాయింట్ సెక్రెటరీ నగేష్, సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చందు, లక్ష్మి, నాగమణి, కార్యవర్గ సభ్యులుగా రవీందర్ రెడ్డి, పబ్లిసిటీ సెల్ కార్యదర్శిగా దుర్గాప్రసాద్, నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సురేష్, మహేందర్, చంద్రశేఖర్, అంజి బాబు, వీరారెడ్డి, వినీల్ గౌడ్, శ్రీధర్, రంజిత్, ప్రభాకర్ రెడ్డి, కూరాకుల నరసింహారావు, హేమంత్, సునీల్ వినీల్ గౌడ్, వీరేంద్ర, రవీందర్ రెడ్డి, సురేష్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

# ఆన్లైన్ రిజిస్ట్రేషన్‌లో పూర్తి

## వివరాలను ఎప్పటికప్పుడు నవీనకరించాలి

■ **లాయర్ చిట్టి వెంకట జయశ్రీ**

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 17, (నవభూమి ప్రతినిధి ):** ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలు పూర్తి వివరాలతో ఎప్పటికప్పుడు నవీనకరించాలని లాయర్ చిట్టి వెంకట జయశ్రీ అన్నారు. కొన్ని రోజులుగా రిజిస్ట్రేషన్ సర్వరు సరిగా పని చేయక దరఖాస్తుద్దారులు ఇబ్బంది పడుతున్నారని సోమవారం ఆమె ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిషేదిత జాబితాలో పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సర్వరు సరిగా పని చేయక పోవడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఆస్తులు కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా వారు లాయర్ల వద్దకు వెళ్ళి ఆస్తి పత్రాలు సమర్పించి పరిశీలించిన అనంతరం ఆ ఆస్తి మీద ఎటువంటి లావాదేవిలు లేవని, కోర్టు కేసులు లేవని, తెలుసుకుని కొనుగోలు చేయవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. కొన్ని పెద్ద పెద్ద వెంచర్లు వెలుస్తుండడంతో ఒకే సర్వే నంబర్ పై మొత్తం నిషేదిత జాబితా లో ప్రొహిబిటేడ్ ప్రాపర్టీ కనబడడం జరుగుతుందన్నారు. హైడ్రా ఎఫెక్ట్ తో లాయర్లు కూడా ఏమి చెప్పలేక పోతున్నారని, ఈసీ లలో వేల సంఖ్య లో జరుగుతున్న వెంచర్ల లావాదేవిలు కనపడుతున్నాయన్నారు. సర్వే నంబర్ యెక్క లావాదేవిలు కన బడుతుండడంతో ఈసీ లు కూడ వందల పేజీలతో వస్తుందని తెలిపారు. వందల పేజీలతో వస్తున్న ఈసీలతో వెరిఫికేషన్ చేయడంలో కష్టమవుతుందని తెలిపారు. లావాదేవిలన్నీ అప్డేట్ చేసే సమయంలో నిషేదిత జాబితా పూర్తి వివరాలు పొందుపరిస్తే వివరంగా ఉంటుందన్నారు. సర్వే నంబర్, ప్లాటు నంబరు, యజమాని వివరాలు, ఆస్తి మీద ఉన్న కేసు వివరాలు చేసే అవకాశం ఉందన్నారు. ఈసీ లో డాక్యుమెంట్ నంబరు, రిజిస్ట్రేషన్ జరిగిన సంవత్సరం , సబ్ రిజిస్ట్రార్ కోడ్, దాని లింకులతో పాటు వెంచరు పేరు, బ్లాకు పేరు, ప్లాటు నంబర్, విస్తీర్ణం, బిల్డర్ పేరుతో పాటు లింకులు వచ్చేలా నవీకరిస్తే ఆస్తులు కొనుగోలు చేసే వారికి సులభ మవుతుందన్న అభిప్రాయాన్ని ఆమె వెల్లడించారు. వాటన్నింటిని సెర్చ్ ఆప్షన్ల లో చేరిస్తే, ఆస్తి వ్యవహారాలలో స్పష్టత వస్తుందన్నారు. ఫైల్ పెద్ద గా ఉండడంతో సర్టిఫైడ్ కాపీలు, ఈసీలు రావడం లేదని, వాటిని కూడా సవరించి తగిన ఫీజు తీసుకుని వచ్చేలా చేస్తే ఫలితాలు



బాగుంటాయన్నారు. బ్యాంకులు కూడ లోన్లు ఇచ్చే సమయంలో నిషేదిత జాబితా, ఈసీ, సీసీలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగు విధంగా స్పందించాలని లాయర్లు, బ్యాంకర్లు కోరుతున్నారని ఆమె తెలిపారు. మీ సేవలో ఈసీ కోసం దరఖాస్తు చేసుకోగా అసలైన లావాదేవి లు చూపించకుండా ఈసీలు వస్తున్నాయన్నారు. దీని వలన ఆస్తి మీద జరుగుతున్న లావాదేవిలు తెలియక కొందరు కొనుగోలు చేసి నష్ట పోతున్నారన్నారు. ఈసీ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసినప్పుడు కొంత ఫీజుతో సరైన ఈసీ ఇస్తే ప్రభుత్వానికి, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని. వెంకట జయశ్రీ తెలిపారు

## పరికి చెరువును కాపాడానికి వెంటనే చర్యలు చేపట్టండి

■ **హైడ్రా కమిషనర్‌కి వినతిపత్రం అందజేసిన పిరికి చెరువు పరిరక్షణ సమితి**

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 27:(నవభూమి ప్రతినిధి)** జగతగిరిగుట్ట, గాజులరామారం పరిధిలో విస్తరించి ఉన్నటువంటి పరికి చెరువును హైడ్రా కమిషనర్ సందర్తశించి తర్వాత, అనంతరం జరిగిన సమావేశంలో చెరువులో కబ్జాలు చేయొద్దని మీరు సూచించినప్పటికీ తిరిగి యధావిధిగా చెరువులో మట్టిపోస్తూ కబ్జా చేస్తున్నారని, ఇలానే ఇంకో నెల రోజులు సాగితే ఉన్న చెరువు మొత్తంఅన్యాక్రాంతంఅవుతుందని వెంటనే ముందుగా చెరువు స్థలంలో ఇల్లు కట్టకుండా, మట్టి పోయకుండా చర్యలు తీసుకోవాలని హైడ్రా ప్రజావాణిలో మరోసారి చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ అధికారులను కచ్చితంగా అక్కడ నిర్మిస్తున్నటువంటి అక్రమ నిర్మాణాలను వెంటనే నోటీసులు



పంపించి తొలగించాలని అదేవిధంగా చెరువు పరిరక్షణ కొరకు చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. రెండు వారాల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెరువు పరిరక్షణ సమితి నాయకులు ఉమా మహేష్, సాయికుమార్ పంతుల, పవన్ రెడ్డి, జంబు, భరత్ పాల్గొన్నారు

## మల్కాజిగిరిలో ఘనంగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, జెఏసి వెంకన్న, మురుగేష్ , జీ కే హనుమంతు రావు, మేకల రాము యాదవ్, మధుసూదన్ రెడ్డి, అమీనుద్దీన్ , శేఖర్ గౌడ్, భైరు అనిల్, తదితరులు ఉన్నారు.

## నిజాంపేట్ - బాచుపల్లిలో ప్రభుత్వం భూములను రక్షించాలి: సిపిఐ నాయకులు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ %-%87, 90,95,103,191,223, బాచుపల్లి సర్వే 186, 292 లోని ప్రభుత్వ భూములను ప కాపాడాలని మేడ్చల్ %-% మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో ప్రజావాణి లోవినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ భూమి కబ్జాల గురించి అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగింది. కానీ ఎవ్వరు అటి భూమి పై ఇలాంటి స్పందన లేదు. అని అన్నారు. బాచుపల్లి మండల పరిధిలోని సర్వే నెంబర్ ఒకటి ఉంటే . పోజుషన్అంటే స్థలంలో ఒక్కరు వుంటారు అని . మున్సిపల్ అధికారులు డాక్యుమెంట్ చూస్తారు. కానీ స్థలం చూడారు. అని రెవెన్యూ అధికారులు స్థలం చూస్తారు అని . దాని వల్ల కబ్జాదారులు ఇదేచ్చగా కబ్జాలు చేస్తున్నారు. వెంటనే అటి కబ్జాలను ఆపాలని లేని పైనా తెలిపిన సర్వే నెంబర్లోని ప్రభుత్వ భూమిని పేద ప్రజలు ఆక్రమిస్తారు అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమనికి సీపీఐ నాయకులు వాసు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్లకు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి–** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర సోమవారం మధ్యాహ్నం మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి కేసీఆర్ ని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు

# తాగిన మైకంలో వెంకట రమణ హత్య

- మేడ్చల్ పిఎస్ పరిధిలో వరుస హత్యలతో భయాందోళనలో ప్రజలు









**మేడ్చల్ - ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్.పిఎస్ పరిధిలో 24 గంటలు గడవక ముందే మరో హత్య.మేడ్చల్ కిష్టాపూర్ రోడ్డులోని జంగ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ సమీపంలో హత్య. కుటుంబ సభ్యుల సమాచారం తో సంఘటన స్థలం చేరుకొని మృత దేహాన్ని శవ పరీక్షకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న మేడ్చల్ పోలీసులుమేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి రాఘవేంద్ర కాలనీ కిష్టాపూర్ రోడ్డులోని ఓ ఇంట్లో వెంకటరమణ (32) దారుణ హత్యకు గురయ్యాడు. కుటుంబ సభ్యుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీం ఆధారాలను సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇదే ఘటనపై మేడ్చల్ ఏసిపి బి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. హత్యకు గురైన వెంకటరమణ మద్యానికి బానిసై, ఇంట్లో తల్లి, సోదరుడితోపాటు అల్లుడిని ఇబ్బందులకు గురి చేసేవాడని అన్నారు. దీని కారణంగా వెంకటరమణ అల్లుడు విష్ణు కక్ష తీర్చుకోవాలనే ఉద్దేశంతోనే హత్య చేసినట్లుగాప్రాథమికంగఅనుమానిస్తున్నామని, . నిన్న జరిగిన హత్య తరహాలో మద్యానికి బానిసై వెంకటరమణ ఇంట్లో వారిని ఇబ్బంది పెడుతుం ఉండడంతో అతని అల్లుడు విష్ణు వెంకటరమణ ను హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడు వెంకటరమణ మధ్యానికి బానిసై ఇంట్లో తీవ్ర ఇబ్బంది గురి చేస్తుండేవాడని తెలుస్తోంది. వీరితో నివసించే విష్ణు(16) అనే మైనర్ బాలుడు మెడ నరికి చంపినట్టు అనుమానిస్తున్నారు,అతను పరారీ ఉండటం ,ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండటంతో అనుమానం బలపరుస్తోందని ,మృతుని తో విసిగిపోయిన విష్ణు తన సమీప బంధువు వెంకటరమణ ను హత్య చేసినట్టు భందువుల సమాచారం తో సమాచారం విచారణ ప్రారంభించి దర్యాప్తు చేస్తున్నారు.

నెల రోజుల వ్యవధిలో 5 హత్యలు, వరుసగా జరుగుతున్న హత్యలు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి.నెలరోజుల వ్యవధిలోనేమేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు హత్యలు జరిగాయి.ఆదివారం పట్టపగలే నడిరోడ్డుపై జరిగిన హత్య మరవకముందే సోమవారం మరో హత్య వెలుగులోకి వచ్చింది. ఈ కేసును మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయం

- అర్చకుల వసతిగృహం ప్రారంభోత్సవం
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 17:** హఫీజ్ పేట డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, షిరిడీ సాయిబాబా దేవాలయం ప్రాంగణములో అర్చకులకు, సిబ్బందికి వసతి గృహ సముదాయం, అన్నదాన ప్రసాద వితరణ, సామాగ్రి భద్రపరిచే గది కోసం నూతనంగా నిర్మించిన సముదాయంను పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవాలయం ప్రాంగణంలో అర్చకులు, సిబ్బంది కోసం వసతి గృహం నిర్మించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అభినందించారు. భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయడం, వసతి గృహాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం గొప్ప విషయమని, ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినదిస్తున్నానని, దేవాలయం అభివృద్ధిలో నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జి.లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, సభ్యులు వెంకటరమణా రెడ్డి, యాదయ్య, వెంగల్ రెడ్డి, నరేంద్ర, కాలనీవాసులు భక్తులు, పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి–** గోపాలకృష్ణ అనుభవాలను ఈ పుస్తకంలో నిక్షిప్తం చేయడం సంతోషం, ఆరు దశాబ్దాల తన అనుభవాన్ని నిక్షిప్తం చేయడం పెద్ద టాస్క్ ఏదైనా కొనవచ్చు కానీ ఎక్స్పీరియన్స్ ను కొనలేం సివిల్ సర్వెంట్స్ అందరికీ ఈ పుస్తకం ఒక దిక్సూచిగా ఉంటుందని భావిస్తున్నా ఆనాటి నుంచి ఈనాటి వరకు దేశంలో వేగంగా జరిగిన మార్పులకు ఆయన ప్రత్యక్ష సాక్షి, ఈసందర్భంగా ముగ్గురు వ్యక్తులను మనం గుర్తు చేసుకోవాలి శంకరన్, శేషన్, మన్మోహన్ సింగ్ నిబద్ధతతో పనిచేసిన గొప్ప అధికారి శంకరన్ పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి శేషన్ దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ వారి అనుభవాల నుంచి సివిల్ సర్వెంట్స్ ఎంతో నేర్చుకోవాల్సి ఉంది గతంలో అధికారులు రాజకీయ నాయకులు అంశాలను ప్రస్తావిస్తే అందులోని లోతుపాతులు, లాభ నష్టాలను వివరించేవారు కానీ ఈ రోజుల్లో ఎందుకో అది తగ్గిపోయింది.రాజకీయ నిర్ణయాలపై నాయకులకు అధికారులు విశ్లేషణ చేసి చెప్పాలి గతంలో ఐఏఎస్ అధికారులు నిత్యం ప్రజల్లో ఉండేవారు రాజకీయ నాయకుల కంటే ప్రజలు అధికారులను ఎక్కువ గుర్తుంచుకునేవారు కానీ ఇప్పుడు కలెక్టర్లు ఏసీ రూముల్లోంచే బయటకు వెళ్లడం లేదు అధికారుల ఆలోచనలో, విధానంలో మార్పు రావాలి నిబద్ధత కలిగిన అధికారులకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది పేదలకు సాయం చేయాలన్న ఆలోచన అధికారులకు ఉండాలి అలాంటి వారే ప్రజల మనసులో ఎక్కువకాలం గుర్తుంటారు ఆ దిశగా రాష్ట్రంలో అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నా

## మహా కుంభాభిషేకం మహోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్





**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగిర్ మున్సిపాలిటీ పరిధిలో కిస్మత్పూర్ లోని శ్రీశ్రీశ్రీ సంఘ సపరివార సామెత శివరామకృష్ణ దైవత్వమూర్తుల యాత్ర ప్రతిష్ట మహాకుంభాభిషేక మహెూత్సవంలో సీత సామెత శ్రీరామచంద్రుల వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## మల్లికార్జున స్వామి కటాక్షం ప్రజలపై ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఓకే తెలిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, అమురం గోపాల్ రెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కులగ గణన విజయవంతంగా సర్వే చేస్తున్నందుకు సీఎం రేవంత్‌కి అభినందనలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి-** కులగ గణన విజయవంతంగా సర్వే చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ పసి హుస్సేన్ మంగళవారం నాడు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా పాత్రికేయులతో సయ్యద్ పసి హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని చెప్పారు బీసీ కుల గణన ప్రజల అభీష్టం మేరకు సర్వే నిర్వహిస్తున్నారని ఇది శుభ పరిణామాన్ని ఆయన చెప్పారు ఈ నివేదికను ప్రధానమంత్రి పంపించడం జరుగుతుందని ఆయన చెప్పారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల సమీకరణ కోసం కుల గణనచేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టే అభివృద్ధి పనులను చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేకఆరోపణలు చేయడం అర్థం లేదని ఆయన అన్నారు ప్రజలే తగిన సమయంలో గుణపాఠం చెప్తారని ఆయన తెలిపారు

## అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

- రాజ్యంగ ఫలాలు అందరికి అందలన్నదే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నినాదం
- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళులు



**దమ్మాయిగూడ,ఫిబ్రవరి17,(నవభూమి న్యూస్):** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4),16(4) ద్వారా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా అంబేద్కర్ కృషి చేశారని అందుకే నవభారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశంలోని అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో మనకు రావాల్సిన హక్కుల సాధన కోసం పోరాడి రాజ్యంగా ఫలాలను అందరికి అందేలా చూడటమే మనము అంబేద్కర్ రమాబాయ్ దంపతులకు మన మిచ్చే ఘన నివాళి అని దళిత బహుజన మహిళ నేతలు కొనియాడారు. ఆదివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ లో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారం వారం పూలహారంలో భాగంగా ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారికి 150వ అంబేద్కర్ జ్ఞాన మాలలు, రామాబాయి అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్యతిథులుగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత, మాజీ కౌన్సిలర్ మంగళపూరీ వెంకటేష్ , కాంగ్రెస్ మహిళ నాయకురాలు గుజ్జుక నర్మద, మాల సంఘం మాజీ అధ్యక్షురాలు పాడుగుల రూపా హాజరై ఆ మహనీయునికి ఘనంగా జ్ఞాన మాల సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న ఫలాలన్ని ఆయన రాసిన భారత రాజ్యంగం నుండి అందించిన ఫలాలేనని అన్నారు. ఆకలి, అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ఆయన అహెూ రాత్రులు పోరాడి మన కోసం హక్కులను సాధించి పెట్టారని అన్నారు. ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్ళడమే మనం ఆయనకిచ్చే అసలైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం , ఆర్జికే కాలనీ సంఘం అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, మాల సంఘం పెద్దలు పాడుగుల చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గొల్లూరి రాజు, కోశాధికారి చెన్నయ్య, సభ్యులు వెంకటేష్, గౌతమ్, శ్రీనివాస్ , దుబాయ్ రాజు, బిఎస్ రావు, కేవి రావు, మనోజు, వీరేశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు. యన అన్నారు ప్రజలే తగిన సమయంలో గుణపాఠం చెప్తారని ఆయన తెలిపారు

## ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ రోజాదేవి





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 17, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ యల్లమ్మ బండ లోని గోదా కృష్ణ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, కార్పొరేటర్ రోజా దేవి లు హాజరయ్యారు. పురోహిత బృందం, పాస్టర్ బృందం, ఇమామ్ బృందాల చేత కేసీఆర్ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జీహెచ్ఎంసీ మహిళా కార్మికులకు చీరల పంపిణీ చేసి 50 మంది కార్యకర్తలతో రక్తదానం చేయించారు, అనంతరం హరిత హారం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు స్వరూపా రాణి, త్రివేణి, సాయి గౌడ్, సురభి రమేష్, సిల్వర్ మునిష్, జగదీష్, రామ స్వామి, సమ్మద్,రాజు, నరేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రాన్ని ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలిపిన ఘనత కెసిఆర్‌దే

- కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు
- మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన సంబరాలు





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 17, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రాన్ని ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలిపిన ఘనత కెసిఆర్ దేనని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం చిత్తారమ్మ దేవాలయం నందు పూజలు చేసి మొక్కలు నాటి కేక్ కట్ చేసిన అనంతరం రిక్షా పుల్లర్స్ ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తూ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలిపిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి ప్రజలకు అండగా ఉండాలని కోరారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్లు, రైతు బంధు, సంక్షేమ పథకాలు, అందక..ప్రజలు ఆఫీసులో చుట్టూ తిరుగుతూ ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్క పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి–** ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని సీఎం ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్? ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.

# భాగ్యరెడ్డి వర్మ 86 వర్ధంతి వేడుకలు నేడు



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 17 :** ఆది హిందూ సోషల్ నిర్మాత దక్కన్ పీఠభూమిలో ఆత్మగౌరవం కోసం పోరు నడిపిన మహనీయుడు మాదరి భాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతి వేడుకలు ఆది హిందూభవన్లో మంగళవారం నిర్వహించనున్నామని ఆది హిందూ సోషల్ లీ గ్ కార్యదర్శి అజయ్ గౌతమ్ చెప్పారు . ఆది హిందూ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంగళవారం నిర్వహించే కార్యక్రమంలో భాగ్యరెడ్డి వర్మ మోడరన్ ఐడియాస్ అనే అంశం పైన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గంట చక్రపాణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతారని చెప్పారు. ప్రతి వర్ధంతి సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ ఆలోచన విధానం పైన , ఆయన నిర్వహించిన పాత్ర పైన అది హిందూ సోషల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నారు . కోఠి లోని విక్టరీ ప్లేగ్రౌండ్ పక్కన ఉన్న ఆది హిందూ భవన్ లో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆది హిందూ సోషల్ లీ గ్ కార్యదర్శి అజయ్ గౌతమ్ కోరారు .

# శ్రీ నాగమల్లేశ్వర స్వామి దేవాలయంలోని స్పటిక లింగం ప్రతిష్ఠ

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరధిలోని శ్రీ హోమ్స్ కాలనీ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ నాగమల్లేశ్వర స్వామి దేవాలయంలోని స్పటిక లింగము ప్రతిష్ఠపన మహోత్సవంలో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కోలన్ వీరందర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున్ , ప్రవీణ్ల.డ్డు , శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# శంషాబాద్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు





**శంషాబాద్–నవభూమి:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీ లో గలా జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదిన వేడుకలను శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో హాజరై మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు చిత్రపటాన్నీ ఏర్పాటుచేసి కేక్ కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒకరికి ఒకరు కేక్ తినిపించుకుని సంబరాలు నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా కుదేలు అయిపోయిందని రియల్ ఎస్టేట్ వ్యాపారం పైన జీవనం సాగించే వేలాదిమంది యువత వ్యాపారాలు రోడ్డున పడ్డారని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిన రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒక్కసారిగా మూలకు పడిపోయిందని ప్లాట్లు కొనాలన్న అమ్మాలన్న భయాందోళన గురవుతున్న వ్యాపారులు ప్రజలు ఆడపిల్ల పెళ్లయిన చేయాలని కాస్త భూమిని అమ్మేందుకు వెళితే కొనేందుకు ఎవరు ముందుకు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని యధావిధిగా కొనసాగేలా కృషి చేయాలని రియల్ ఎస్టేట్ వ్యాపారం నడిస్తేనే రాష్ట్రంలో అన్ని సంస్థలు ముందుకు కొనసాగుతాయని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్రావు, సీనియర్ నాయకురాలు దీపా మల్లేష్, బూర్కుంట సతీష్ యాదవ్, చిన్న గండు రాజేందర్, షాపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు గౌస్ బషా,కోనమల శ్రీనివాస్, మంచర్ల శ్రీనివాస్, గుంటి చరణ్, వీరమల్లు హనుమంత్, వెంకట్ రెడ్డి, పోతుగంటి జగ్గయ్య, చక్రధర్ రెడ్డి, రాచమల్ల రమేష్,రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా 3 మొక్కలు నాటిన ఎంపీ వద్దిరాజు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ ప్రాంతానికి అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలను చూసి తట్టుకోలేక కేసీఆర్ మహోద్యమాన్ని నిర్మించి 70ఏళ్ల ప్రజల కలను నిజం చేశారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ లోటస్ పాండ్ పార్కులో సోమవారం ఉదయం 3 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ 10ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా రూపుదాల్చిందని వివరించారు.సుమారు 500పైగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మహానేత కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు ప్రస్తుతించారు.గోదావరి– కృష్ణా జలాలను అనుసంధానం చేసి బీడు భూములను ఆకుపచ్చగా తీర్చిదిద్దారని,సస్యశ్యామలం గావించారని,30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 3కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడికి చేరవేశారన్నారు. హరితహారం,మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా 300కోట్లకు



పైగా మొక్కల్ని నాటి పచ్చదనాన్ని,అడవులను బాగా పెంచడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈవిధంగా కేసీఆర్ ప్రతి ఏటా తన పుట్టినరోజులు ఘనంగా జరుపుకుంటూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా “జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ గారు జిందాబాద్”,”హ్యాపీ బర్త్ డే కేసీఆర్ గారు హ్యాపీ బర్త్ డే హ్యాపీ బర్త్ డే”,”లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ గారు లాంగ్ లివ్ “,”జై కేసీఆర్ జైజై కేసీఆర్”అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు, జెన్నాయికోడే జగన్మోహన్,యాదయ్య యాదవ్, జెన్నాయికోడే చంద్రశేఖర్,బొమ్మరాతి వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపైన రెండు కార్లతో ప్రమాదకరంగా స్టాంట్స్ చేసిన ఇద్దరి అరెస్టు





**శంషాబాద్ నవభూమి–** శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పైన రెండు కార్లతో ప్రమాద కారంగా స్టాంట్స్ చేసిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు అవుటర్ రింగ్ రోడ్డు పైన తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో అవుటర్ ప్రయాణికులకు ప్రాణాంతకంగా ఇబ్బంది కలిగించే విధంగా స్టంట్ లు నిర్వహించిన ఇద్దరు యువకులను అరెస్టు చేసిన శంషాబాద్ రూరల్ పోలీసులు ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల క్రితం ఎగ్జిట్ నెంబర్ 15 16 మధ్యలో తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో ఔటర్ రింగ్ రోడ్డు పైకి చేరుకున్న ఒక బీఎండబ్ల్యూ ఫార్చునర్ రెండు కార్లు పోచి రెడ్డి కూడా సమీపంలో%ఎఱ% చెరుకు గాని ఔటర్ పైన వాహనాలను రౌండ్ తిప్పుతూ ప్రమాదకరంగా స్టంట్ లు నిర్వహించారు ఈ విషయాన్ని గమనించిన ఔటర్ రింగ్ రోడ్డు పెట్రోలింగ్ సిబ్బంది సీసీ కెమెరాలు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారూ, అనంతరం ఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి బృందం సీసీ కెమెరా విజువల్స్ పరిశీలించగా రెండు కార్లకు నంబర్ ప్లేట్లు లేకుండా ఈ స్టెంట్లు నిర్వహించినట్టు గుర్తించిన పోలీసులు, అప్పటినుండి కేసు నమోదు చేసుకున్న పులుసు నిందితుల కోసం వేట కొనసాగించారు, చివరికి నిందితులు హైదరాబాద్లోని నాంపల్లి ప్రాంతానికి చెందిన యువకులుగా గుర్తించామని తెలిపిన ఏసిపి సోమవారం రోజు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు, వాహనదారులకు వారి కుటుంబ సభ్యులకు పోలీసుల సూచన ఇంటి వద్ద నుండి తన పిల్లలు రాత్రిలో టైంలో బయటకు వెళ్లేటప్పుడు ఎక్కడ వెళ్తున్నాడనీ అబ్జర్వ్ చేయాలని ఇలాంటి స్టంట్ ల వల్ల ఎదుటి వాహనదారులతోపాటు వీరి ప్రమాదానికి కూడా ముప్పు ఉంటుందని అందువల్ల ఎవరు కూడా మరోసారి ఇలాంటి స్టంట్స్కు కఠిన చర్యలు తీసుకుంటామని ఎసిపి శ్రీనివాస్ హెచ్చరించారు

# బౌరంపేట్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి కళ్యాణం జాతర మహోత్సవ కార్యక్రమం

## పాల్గొన్న మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలో ఈరోజు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయంలో జరిగిన కళ్యాణం  జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్  నాయకు లు శంభీపూర్ క్రిష్ణ.. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల జాతర  కళ్యాణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉన్నాను. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పిఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ జీతయ్య, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, నాయకులు అనిల్, యువ నాయకులు సాయి ముదిరాజ్, శివ గుప్త, శ్రీకాంత్ యాదవ్,  మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించాలి

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు సినీ నిర్మాత భిక్షపతి విజ్ఞప్తి



**ఖైరతాబాద్ ఫిబ్రవరి 17( నవభూమి ప్రతినిధి)-** కాంగ్రెస్ నాయకులు సినీ నిర్మాత శ్రీ ముప్పు భిక్షపతి తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడను మర్యాదపూర్వకంగా శనివారం ఉదయం హైదరాబాదు నగరంలోని గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ పటిష్టతకు తాను గట్టిగా కృషిచేస్తానని, బీ. సి. వర్గాలకు చెందిన తనకు మంచి గుర్తింపు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని అర్హతలు వున్న తనకు రానున్న  నామినేటెడ్ పోస్టులలో తనకు అవకాశం కల్పించాలని మనవి చేశారు. టి.పి.సి.సి. అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పరిశీలించగలమని హామీ ఇచ్చినట్లు భిక్షపతి తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు  జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి-** నాంపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు  జన్మదిన సందర్భంగా సరోజినీ దేవి కంటి హాస్పిటల్ లో పండ్ల పంపిణి  కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నాంపల్లి నియోజకవర్గం  బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి వర్యులు శ్రీ మొహమ్మద్ అలీ  నియోజకవర్గ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు డివిజన్ అధ్యక్షులు,మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో యునివర్సిటీలను పట్టించుకోని ప్రభుత్వం: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజ్

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 7వ మహాసభల సందర్భంగా విద్యార్థి ప్రదర్శన ప్రగతి నగర్ బతుకమ్మ గాట్ నుండి సుందరయ్య భవన వరకు 250 మందితో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈరోజు,రేపు జరిగే జిల్లా 7వ మహాసభలో గత కార్యక్రమాలు సమీక్షించుకొని, విద్య రంగ సమస్యలపై భవిష్యత్తు కార్యక్రమాలు చేసుకోవడం జరుగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టీ.నాగరాజు మాట్లాడుతూ దేశంలో విద్యారంగం ప్రమాదంలో ఉందని విద్యారంగానికి బడ్జెట్ కేటాయించకుండా గాలికి వదిలేసారని ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలకు ఊడిగం చేస్తుందని హెచ్చరించారు.. తెలంగాణ రాష్ట్ర విద్యారంగం అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు.. విద్యారంగంలో మతోన్మాదాన్ని తీసుకురావాలని నిర్ణయాన్ని తిప్పికొడతామన్నారు... పాఠ్యపుస్తకాల్లో శాస్త్రీయమైన విద్య కోసం ప్రయత్నించకుండా మతోన్మాద విద్య కోసం ప్రయత్నిస్తున్న దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి అనుకూనంత అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేసింది... ప్రజా ప్రభుత్వం అనుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవడమే మానేసిందని అన్నారు. ఏచూరి లాంటి మేధావులు ఎందరో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటంతో విద్యార్థుల సమస్యలపై సమరసిర పోరాటం చేసిన నాయకులను ఆదర్శంగా తీసుకొని పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంద విద్యార్థులతో అన్నా రు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధి వైపు అడుగులు వేస్తేనే సరే సరే లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐగా దేశ, రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ మాట్లాడుతూ. ఎస్ఎఫ్ఐ 1970లో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడింది అన్నారు. ఎస్ఎఫ్ఐ నినాదం చదువుతో పోరాడు చదువుకై పోరాడు... అనే నినాదంతో దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పైన పోరాడుతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలను పట్టించుకోవట్లేరని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. దేశవ్యాప్తంగా పేద బడుగు బలహీన విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్య అమలు చేసే దాంట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని డిమాండ్ చేశారు. డబ్బులు నుంచి ఒక విద్య, డబ్బులు లేని పేదవాడికి ఒక విద్య వ్యత్యాసంతో విద్య నిర్వహణ జరుగుతుందని ఖండించారు.. భారతదేశంలో ఉన్న పేద బడుగు బలహీన విద్యార్థులకు సమానమైన విద్య అందించేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాటం ఆపదని అన్నారు. శాస్త్రీయమైన విద్య, పేద బడుగు బలహీన విద్యార్థులకు అందరికీ విద్య అందించేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు.ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని.. జిల్లాలో మండలానికి ఒక జూనియర్ కళాశాలలు, మేడ్చల్ నియోజవర్గానికి డిగ్రీ కళాశాల, సిట్టు వైస్ గా నడుస్తున్న నడుస్తున్న జూనియర్ డిగ్రీ కళాశాలను పూర్తిస్థాయిలో నడపాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జిల్లాలో గుర్తింపు లేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అనేక నడుస్తూ ఉన్నప్పటికీ విద్య అధికారులు పట్టించుకోవట్లేదని హెచ్చరించారు.. జిల్లాలో ప్రవేట్ కార్పొరేట్కు విద్యాసంస్థలకు ప్రోత్సహిస్తున్నట్టు ప్రభుత్వ విద్యారంగానికి ప్రోత్సహించకపోవడం సిగ్గుచేటు అన్నారు.. తెలుగు యూనివర్సిటీ, జెఎన్టియు యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పర్మినెంట్ విసీలను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు... ప్రభుత్వ పాఠశాల, కళాశాల ఖాళీగా ఉన్న టీచర్,లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు... పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద బడుగు బలహీన విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుతున్నారు కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ ఇచ్చే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ అవినాష్, అరుణ్, వంశీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భగత్, సుబ్బు, మహేశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు నందీశ్వర్, వాసు, అజయ్, కీర్తన, కృష్ణవేణి, శివ, శ్రీకాంత్, పల్లవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.











# మీర్పేట్ హెచ్‌బి కాలనీలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్
- మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి



**కాప్రా, ఫిబ్రవరి17, (నవ భూమి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, రాష్ట్ర ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకుని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఫేజ్-2 గ్రౌండ్ లో కేకు కట్టింగ్ చేసి సంబరాలు చేసుకున్న స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మరియు మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కేసీఆర్ పుట్టినరోజు పార్టీ శ్రేణులతో కార్యకర్తలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మా నాయకుడు కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటు, రాజీవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి,



విద్యార్థినులకు పండ్లు పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు కేసిఆర్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫేజ్-2 గ్రౌండ్లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంజరి ప్రవీణ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, బాల్ రాజ్, రంగు ప్రసాద్, మల్లేష్ గౌడ్, చారి, బాలయ్య గౌడ్, రమేష్, శివాజీ, నరేందర్, బాల్ నర్సింహా, బోదాసు రవి, దేవేందర్ కుమార్, హరినాథ్ రెడ్డి, మల్లారెడ్డి, నరసింహ గౌడ్, వెంకన్న, కృష్ణ, జావేద్, సందీప్, రాజ్ కుమార్, అజయ్, కుమార్, జయపాల్, నిసార్ అహ్మద్ గోరి, అశోక్, బాలయ్య గౌడ్, చారి, సంతోష్, వాసు చారి, మధు, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు భాగ్యమ్మ, పర్వీన్, జ్యోతి, భవాని, భారతి,శోభ, శారద, సంయుక్త పాల్గొన్నారు

## రైతు బాంధవుడి 71వ జన్మదిన వేడుకలు



**చిన్నంబావి ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి-** చిన్నంబావి మండల కేంద్రంలో మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో రైతు బాంధవుడి 71వ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ దశలో 14 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. దశాబ్ద కాలంగా ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపిన మహా మేధావి. తెలంగాణ రాష్ట్రం ఉన్నతకాలం తాను చేసిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు గుర్తుండే విధంగా చేసిన మహోన్నత వ్యక్తి రైతుల గుండెల్లో తనకంటూ ముద్ర వేసుకున్న మన కేసీఆర్ అని కొనియాడిన మాజీ జెడ్పిటిసి కెసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు తగరం లక్ష్మీ కురుమయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, తిరుపాలు, ఈశ్వర్ రెడ్డి, వెంకటస్వామి, పాండయ్య, కురుమయ్య, స్వాములు, రాజు, శివారెడ్డి, మేకల కృష్ణ, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యువ నాయకులు పాల్గొన్నారు.

## ఒప్టిక్ లెన్స్‌కంప్యూటరిస్ట్ టెస్టింగ్ ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో కుమార్ సాయి కిరణ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఒప్టిక్ లెన్స్లు ప్యూటరిస్ట్ టెస్టింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఒప్టిక్ లెన్స్ ను ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,ప్రభాకర్ రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,పెద్దింటి సాయిలు,రవీందర్ రెడ్డి,సతీష్,సందీప్ గౌడ్, మహేష్గౌడ్, షారుక్, అర్జున్, ఈశ్వర్, శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చికి 25 వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలి...రైతు సంఘం

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 17:** రైతుల పండించిన మిర్చి పంటకు క్వింటాలుకు 25వేల రూపాయల గిట్టుబాటు ధరను ప్రభుత్వమే ప్రకటించి కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య,మండల రైతు సంఘం అధ్యక్షుడు గొల్లపూడి కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆరబెట్టిన మిర్చి కల్లాలను,మిర్చి తోటలలో పనిచేస్తున్న రైతులను కలుసుకొని మిర్చి సమస్యలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అత్యధిక విస్తీర్ణంగల ఖమ్మం పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తున మిర్చి పంటను సాగు చేస్తున్నారని ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ తో మంగళవారం ఖమ్మంలో వ్యవసాయ మార్కెట్ వద్ద మిర్చి రైతులు చేయనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని రైతులను కోరారు. ఈ మహా ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గత సీజన్ లో 25 వేల రూపాయల ధర పలకగ అనంతరం కొద్దిరోజులకే ధర పతనం కావడంతో మరల ధర పెరుగు తుందనే ఆశతో అన్నదాతలున్నారు.

## ప్రేమావతి పేట వాసుల వినతికి స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** దారిని కేటాయించాలని కోరడం తో సానుకూలంగా స్పందన యూనివర్సిటీ విసి ఇరువురి అంగీకారం తో రోడ్డుకు మోక్షం రావడం హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు జ్ఞాన తెలంగాణ, రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17. ప్రేమావతి పేట కాలనీవాసులకి దారికి సంబంధించిన విషయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో అగ్రికల్చర్ యూనివర్సిటీ విసి సానుకూలంగా స్పందించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రేమావతి పేట నుండి అగ్రికల్చర్ యూనివర్సిటీలోకి వెళ్లే రహదారిని యూనివర్సిటీ అధికారులు గత కొంత కాలంగా దారి మూసి వేయడం తో ప్రేమావతి పేట వాసుల ఇబ్బందుకు అన్ని ఇన్ని కావు ఐతే ఈ దారి విషయం పై ప్రేమావతి పేట్ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి ప్రేమావతి పేట్ వాసులతో యూనివర్సిటీ వీసీ జానయ్య ని కలిసి రోడ్డు విషయంలో ప్రేమావతి పేట్ వాసులకు కలుగుతున్న ఇబ్బందులనువీసీ దృష్టికి తీసుకువచ్చి ప్రేమావతిపేట్ నుండి యూనివర్సిటీలోకి వెళ్లడానికి కనీస 6 ఫీట్ల రోడ్డు వదలాలని అక్కడ గేటు ఏర్పాటు చేయాలని కోరగా యూనివర్సిటీ వీసీ స్థానుకూలంగా స్పందించడం తో రోడ్డు మూసి వేసిన రోడ్డు తెరుచుటకు అనుమతి ఇచ్చారు.. ఈ సందర్భంగా ప్రేమావతిపేట్ వాసులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గారి వెంబడి బీజేపీ మల్లేష్, సూర్య, రాజ్ కుమార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి


# నూతన బస్సు సౌకర్యం కల్పించాం

■ **బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని సికింద్రాబాద్ వరకు ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు (230డి) ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసించే నిరుపేదలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే డిపోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు గతంలోనే బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, తాజాగా నేడు దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం



వద్ద నుంచి సికింద్రాబాద్ కు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. మఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, సర్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

■ **ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్**



**భద్రాచలం ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** సుదూర మారుమూల గిరిజన గ్రామాల నుండి వివిధ సమస్యల గురించి గిరిజన దర్బార్ లో విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనులకు సంబంధిత యూనిట్ అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ గిరిజనుల సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు, కిరాణా షాపులు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుటకు, పంట పొలాలలో సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పొందడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు ఏర్పాటు కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. సింగరేణి మండలంకు చెందిన బాలు తమ గ్రామానికి కరెంట్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ములకలపల్లి మండలం చింతపేట గ్రామానికి చెందిన 57 మంది గ్రామస్తులు బోర్లు, కరెంటు మోటార్లు ఇప్పించుటకు, కామేపల్లి మండలానికి చెందిన బాలు సీసీ రోడ్డు వేయించడానికి కాంట్రాక్ట్ పనులు ఇప్పించుట కొరకు, అశ్వరావుపేట మండలం తిరుమల కుంట గ్రామానికి చెందిన గ్రామస్తులు అంగన్వాడి సెంటర్ భవనం నిర్మించుట కొరకు, గుండాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన వెంకయ్య సోలార్ విద్యుత్ ద్వారా బోర్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, సుజాతనగర్ మండలంకు చెందిన బుజ్జి జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కామేపల్లి మండలానికి చెందిన లక్ష్మీ ట్రై కార్ ద్వారా బొలెరో వాహనం ఇప్పించుట కొరకు, ఇల్లందు మండలం మర్రిగూడ గ్రామానికి చెందిన సీతారాములు పోడు భూముల పట్టాలు ఇప్పించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి,విడతల వారీగా వారి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఏవో సున్నం రాంబాబు, ఎస్ఓ భాస్కరన్, ఏ పీ ఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డివిఎంఓ ప్రభాకర్ రావు, ఎల్ టి ఆర్ డిటి మనిధర్, మేనేజర్ ఆదినారాయణ, గురుకులం ఏవో నరేందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హెచ్ ఈ ఓ లింగ నాయక్,జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, , సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దినోత్సవాలు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాజీ రాజ్యసభ సభ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రదాత జోగినపల్లి సంతోష్ గార్ల సూచన మేరకు ఈరోజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా కార్యాలయంలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి 71వ జన్మదినత్సవం సందర్భంగా 71 మొక్కలను నాటారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా పై ఫిర్యాదులు చేయడానికి నంబర్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి-** అక్రమ ఇసుక రవాణా పై ఫిర్యాదులు చేయడానికి నంబర్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం, ఈ నంబర్స్ 9848094373, 7093914343 ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి

# కులగణన-ఎస్సీవర్గీకరణ చేయడంతో మల్లిఖార్జున ఖార్గే,రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** బీసీ కులఘనన ఎస్సీ వర్గీకరణ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ కృతజ్ఞతగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి సిగ్నల్ పరిధిలో మన ప్రియతమ నాయకులు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే , రాహుల్ గాంధీ ,ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కోలన్ వీరందర్ రెడ్డి, జగదీష్ యాదవ్, సురేష్ రెడ్డి, చిట్ల దివాకర్, శ్రీశైలం యాదవ్, వీరబాబు, జీవన్ యాదవ్, జగన్, టేకుల ప్రవీణ్ రెడ్డి, రవి గౌడ్, సత్తి రెడ్డి, మధు రెడ్డి, రాజేందర్,అలాటి శ్రీను, శంకర్, నారాయణ. కె, నవీన్, ఎమ్. రమేష్, జీతయ్య, శ్రీ రామ్ రెడ్డి, ప్రవీణ్(లడ్డు ), మల్లిఖార్జున్ , రామ్ చందర్ నాయక్, హరియ నాయక్, మహేష్, నవ్య, కోటేశ్వరి, పంగ శ్రీను, మౌలశ్వర్ రావు, పితాని శ్రీనివాస్, టి. వీరేష్, సత్య ప్రసాద్, ప్రేమ్, జనార్ధన్ రెడ్డి, విజయ్ కుమార్, రఘు, అశోక్, యశోద, మహిపాల్, ప్రశాంత్ రెడ్డి, శ్రీధవి, కరుణ, హరి బాబు, అది రెడ్డి, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు

# పార్కులు ,పంక్షన్ హాల్ ,ప్రభుత్వ భూములను కాపాడాలి

- ఆకుల సతీష్ టీమ్
- రు 150 కోట్ల ప్రభుత్వం స్థలం పార్క్‌లు ప్రభుత్వం మాయం,
- మల్లంపేట్‌లో 12ఎకరాలు కబ్జాచేసి, భూబకాసురులు రూమ్‌లు నిర్మించి అమాయకుల నుంచి లక్షల్లో వసూలు - పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ నందు సర్వే నెంబరు 153 154 155 162 ప్రగతి నగర్ లో ఎన్ఎన్ కన్వెన్షన్ సెంటర్లో నాలుగు పార్కులు రోడ్లు ఎమినిటీ స్థలం ఆక్రమణ అక్రమ కాంపౌండ్ వాల్ నిర్మాణంపై మల్లంపేట గ్రామం సర్వేనెంబర్ 170 ఒక వ్యక్తి 12 ఎకరాలు ఆక్రమణ ప్లాట్లుగా చేసి ప్రజలకు నమ్మకం అక్రమ నిర్మాణాలపై అదేవిధంగా ఇతర అక్రమ నిర్మాణాలపై అడిషనల్ కలెక్టర్‌కి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్ గ్రామం సర్వేనెంబర్ 153 154 155 162 నందు ప్రగతి నగర్‌లో **Approved layout** లో నాలుగు పార్కులు/ ఒక ఇమ్యూనిటీ స్థలము మరియు 20 వరకు రోడ్లు ప్రజల చెందిన ఆస్తి, కానీ ఆనంద నాయుడు అని బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి అన్ని ప్లాట్లను కొనుక్కొని చుట్టూ కాంపౌండ్ వాల్ పెట్టుకోవడమే కాకుండా పార్కులను /ఏమి నేటి స్థలం/రోడ్లని కబ్జా చేసుకుని భారీ ఫంక్షన్ హాల్ లో నిర్మించుకొని దర్జాగా అనుభవిస్తున్నాడు. పైగా ప్రజలకు చెందిన పార్కులు/ ఇమ్యూనిటీస్ రోడ్ ఆక్రమించుకోవడం కాకుండా అక్రమ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసుకొని ప్రస్తుతం హెచ్ఎండిఏ కి ఈ మొత్తాన్ని ఒక లేఔట్ గా గుర్తించండి అని అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది. ఈ విధంగా పార్కు మూడు ఎకరాలు, స్థలం అర్ధ ఎకరం, రోడ్లు మొత్తం రెండెకరాలు దాదాపు 6 నుండి 7 ఎకరాలు విలువ 150 కోట్లు విలువైన ప్రజలకు చెందాల్సిన పార్కు/ రోడ్డు స్థలాలు ఆక్రమించుకోవడమే కాకుండా దర్జాగా అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మించి వ్యాపారం చేయడం జరుగుతుంది, కనీసం పార్కులు గాని/ రోడ్లో కానీ, ఇమ్యూనిటీ స్థలంలో కానీ సామాన్య మానవులు వెళ్లకుండా చుట్టూ మొత్తం కాంపౌండ్ వాల్ నిర్మించుకొని పార్క్ స్థలంలోకి కబ్జా పెట్టుకుని ఎన్ ఏ ఎన్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలకు చెందాల్సిన నాలుగు పార్క్ స్థలాలు ఒక ఎనిమిటి స్థలం 20 వరకు రోడ్ల ఆక్రమణ మరియు అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి పార్కులు రోడ్లు స్వాధీనం చేసుకొని మరియు ప్రజ వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు.

%ూఎ అశీ% 170, మల్లంపేట్ దుండిగల్ మున్సిపాలిటీ సర్వేనెంబర్ 170 మల్లంపేట నందు 44 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. ఈ ప్రభుత్వ భూమి నందు నందు గత తొమ్మిది సంవత్సరాలుగా ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు అపార్ట్మెంట్లు వెళ్లాల నిర్మాణం జరిగింది, దీని నందు అక్రమాన్ని నిర్మాణాలను హైడ్రా కొంతవరకు కూల్చివేసిన గత మూడు సంవత్సరాలుగా సర్వే నెంబర్ 170 కొత్తచెరువు ఆనుకొని దాదాపు 12 ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని చిన్నచిన్న ప్లాట్లుగా చేసి పేద ప్రజలకు అంటగట్టడమే కాకుండా ప్రస్తుతం కూడా ఈ ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కూడా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడానికి కారణం జాకీర్ అనే వ్యక్తి 20 ఎకరాలు కబ్జా చేసుకుని ప్లాట్లుగా వేసి ప్రజలకు అమ్ముతూ ప్రజా సంపద దోపిడి గత మూడు సంవత్సరాలుగా జరుగుతుంది. చివరకు ఈ కబ్జాదారులు మల్లంపేట గ్రామానికి మంచినీరు సప్లై చేసి బోర్ వెల్ మరియు డంపింగ్ యార్డ్ స్థలాన్ని/కత్వ చెరువు చేసుకుని దర్జాగా ఫెన్సింగ్ వేసుకొని స్వాధీనంలోకి తీసుకున్న ఇటు నాలాని కూడా కబ్జా రెవెన్యూ అధికారులు మరియు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తూ ఉండిపోయారు, జాకీర్ అనే వ్యక్తి ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేసి ప్రజల అంట కట్టడమే కాకుండా అక్రమంగా నిర్మించిన ఇంట్లకి తప్పుడు ఇంటి నెంబర్ కేటాయించడమే కాకుండా ఎలాంటి అనుమతులు లేని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలకి విద్యుత్ శాఖ ఏఈ మరియు డిఈ సాకారంతో మీటర్లు కరెంటు పోల్స్ రావడం బహు విడ్డూరం, అంతేకాకుండా ఈ ప్రభుత్వ స్థలం నందు ప్రస్తుతము జాకీర్ అనే వ్యక్తి దాదాపు 10 నిర్మాణాలు జరుగుతున్న ఎంఆర్ఓ చర్యలు తీసుకోకపోవడం కాకుండా, జాకీర్ అనే వ్యక్తి ప్రభుత్వ స్థలంలో ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా అయినంతస్తుల భారీ భవనాన్ని నిర్మిస్తున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నారు. అదేవిధంగా లక్ష్మి శ్రీనివాస కన్స్ట్రక్షన్ పక్కనే భారీ భవనం మరియు హై స్కూల్ వద్ద మరొక భవనం కూడా సర్వేనెంబర్ 170 వస్తున్న ప్రవేట్ సర్వేనెంబర్తో అనుమతులు తక్షణమే చర్యలు తీసుకోవాలని మరియు జీవో 58,59 రెగ్యులరైజ్ అయిన వారిని వదిలేసి మిగిలిన ఆక్రమణల నుంచి ప్రభుత్వ భూములను కాపాడి ప్రజా అవసరాలకి వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ,శ్రీనివాస్ గౌడ్, పాండు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.
















## సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా : కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి–** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం నుండి వచ్చిన పలు డివిజన్ల ప్రజలతో కలిసి వారి సమస్యలుఅడిగితెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## భౌరంపేట్‌లో ఘనంగా మల్లికార్జున స్వామి జాతర



**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై స్వామివారికిప్రత్యేకపూజలునిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... స్వామికృపతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, శేఖర్ ముదిరాజ్, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రదాత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రదాత బంగారు తెలంగాణ నిర్మాత, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు గారు ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు





# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా తెలంగాణ సాధకులు, అభివృద్ధి ప్రధాతలు కెసిఆర్ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి డివిజన్లో, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో తెలంగాణ సాధకులు, అభివృద్ధి ప్రధాతకులు కెసిఆర్" జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నీళ్లు, నిధులు, నియామకాల్లో అడుగడుగునా అబాసుపాలైన తెలంగాణ ప్రాంతాన్ని, సమాజాన్ని మలిదశ ఉద్యమంతో ఒక్కతాటి పైకి తెచ్చి స్వరాష్ట్ర కలను నెరవేర్చి రాష్ట్రం సాధించిన పది సంవత్సరంలోనే దేశంలోనే అభివృద్ధిలో, సంక్షేమంలో అగ్ర పదాన నిలిపిన మహానుభావుడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారన్నారు. 125 – గాజులరామారం డివిజన్ లోగాజులరామారం డివిజన్ మల్లారెడ్డి నగర్ నందు నిర్వహించిన కెసిఆర్ గారి జన్మదిన వేడుకల్లో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్ లతో పాటు పలువురు నాయకులు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 126 – జగద్గిరిగుట్ట డివిజన్లోజగద్గిరిగుట్ట డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ వేడుకల్లో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు అజమ్, జైహింద్ తదితరులు పాల్గొన్నారు. 127– రంగారెడ్డి నగర్ డివిజన్లో..రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నిర్వహించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్లో డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, వార్డ్ సభ్యులు లక్ష్మణ్ గౌడ్, నాయకులు యాదిరెడ్డి, మహిళా నాయకురాలు మామి, కరుణా తదితరులు పాల్గొన్నారు. 128 – చింతల్ డివిజన్ పరిధిలో.చింతల్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు కెపి.వెంకటేష్, ఆకుల ప్రభాకర్ గుప్తా, మహేశ్వర్ రెడ్డి, యాదిరెడ్డి, కె. జగన్ గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు. 129 – సూరారం డివిజన్ పరిధిలో.తెలంగాణ సాధకులు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఈరోజు సూరారం డివిజన్ పరిధి టీఎస్ఐఐసీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ కార్యాలయంలో కేకును కట్ చేశారు. అనంతరం సీనియర్ సిటిజన్ సభ్యులకు, మహిళలకు శాలువాలు కప్పి పండ్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, కాలనీ అధ్యక్షులు చెక్క సురేష్, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు భాస్కర్ రాజు, సీనియర్ నాయకులు ఫిరోజ్, నేతి రాజా, ఆర్టీసీ లక్ష్మీనారాయణ, బషీర్, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

**130 – సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో...**

సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ జన్మదిన వేడుకల్లో కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాల్గొని పిల్లలు, బిస్కెట్లు, చాకోలెట్లను పంపిణిచేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కెసిఆర్ జన్మదిన వేడుకల్లో డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్ పాల్గొని పిల్లలకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు అనిల్ కుమార్, జగతయ్య, గుబ్బల లక్ష్మీనారాయణ, పందిరి యాదగిరి, జహంగీర్, దుర్గారావు, భాస్కర్ రెడ్డి, నాని, మల్లారెడ్డి, ఇస్మాయిల్, రాంబాబు, వాజీద్, రాములు యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**131– కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో.**

బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు కుత్బుల్లాపూర్ డివిజన్లోని రామకృష్ణ నగర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, సదానంద్ చారి, డివిజన్ కి చెందిన పలువురు నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 132– జీడిమెట్ల డివిజన్ పరిధిలో..బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, కాలే నగేష్, ఆటో బలరాం, కుంటి మల్లేష్, మాధవ రెడ్డి, చంద్రా రెడ్డి, స్టిష్, కాలే గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో.బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంపేట్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కార్యాలయం ఆవరణలో 71 మొక్కలు నాటి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, బాలాజీ నాయక్, సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, యువజన విభాగం అధ్యక్షులు ప్రవీణ్, పలు డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో.దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీ పూర్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ గారి ఆధ్వర్యంలో నాయకులు 71 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.















# మల్లంపేట్‌లో నాలా కబ్జాపై హైడ్రా దృష్టి సారించాలి: బిజెపి నాయకులు





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 17:(నవభూమి ప్రతినిధి)** మల్లంపేటలో చట్ట పరమైన చర్యలుతీసుకున్నఅధికారులకిధన్యవాదములు. గతములో మల్లంపేట మెయిన్ రోడ్ 54 సర్వే నెంబర్ 24 వార్డ్ జిం5 ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ నాలా కబ్జా చేసి నిర్మించినందుకు గత కమీషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆకుల సతీష్ ఇచ్చిన ఫిర్యాదుకి స్పందించి డెమొలేషన్స్ చేశారు.మళ్లీ ఏం జర్గిందో మళ్లీ నాలా కబ్జా చేసిన బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పూర్తి అయింది.

అధికారుల ఒక సారి నాలపై బిల్డింగ్ కట్టారు అని ప్రూఫ్ మళ్లీ అధికారుల సహకారం తో లీగల్ బిల్డింగ్ ఎలా అవుతుంది. ఇప్పటికి అయినా కలెక్టర్ హైడ్రా నాలా కబ్జా చేసిన బిల్డింగ్ పే స్పందించి కూల్చివేయాలనీ కోరారు

# జర్నలిస్టుల సమస్యలను విస్మరించొద్దు: ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం విస్మరించొద్దని,సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేయడానికి ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత టీ ఆర్ ఎస్,బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెంకట్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ స్కీంతో పాటు జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకున్న రైల్వే రాయితీ పాస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసేయడం అన్యాయమని, ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, కొమ్ము గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## ■ దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్

**కంటోన్మెంట్, నవ భూమి ప్రతినిధి , ఫిబ్రవరి 16 :** మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ పిలుపునిచ్చారు . ఆదివారం లోతుకుంట కంటోన్మెంట్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి 102 వ జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు . వారి ఆశయాలను మార్గదర్శకంగా తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న మార్పులు చేర్పులు వాటికి అనుకూలంగా సమ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరారు . కార్యక్రమంలో లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు పులి అనంతరాజ్, సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు , పురం కన్నయ్య , ఆస శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు. మల్కాజ్గిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తాలో 179 వ వారం జ్ఞానమాల మల్కాజ్గిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తాలో ప్రభు ద్ద భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గత 179 వారాలుగా విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాలవేసి నివాళి అర్పిస్తున్నారు . కార్యక్రమంలో దుర్గాప్రసాద్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది వెంకట్రావు , ప్రసాదరావు , కొలిపాక రామ్మోహన్రావు, రాజయ్య, జస్వంత్ , ప్రసాద్ రావులు పాల్గొన్నారు .యాప్రాల్ లో 60 వ వారం జ్ఞానమాల ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 60 వ జ్ఞానమాల కార్యక్రమము జ్ఞన మాలలు సమర్పించు కార్యక్రమము విజయవంతంగా సాగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు బుర్కా కృష్ణ, ఆలూరి రామచందర్ ,సంఘ అధ్యక్షుడు మహేష్ కుమార్, కోశాధికారి కే బాలయ్య, ఆలూరి సూర్య కుమార్ ,ఎం యాదగిరి మదన్మోహన్ ,కే గోపాల్ ,మాల రాజు ,వై మహేష్ కుమార్, గాలం కృష్ణ, బిక్షపతి ,మహిళా మణులు శ్రీలత, హంస వేణి, అరుణ, పెంటమ్మ, మున్నగవారు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతము చేశారు వారికి సంఘం తరపున ధన్యవాదములు. కౌకూరులో 56 వ వారం జ్ఞానమాల ఆదివారం మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో 56 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ అంబేద్కర్ వాదులు జిపి శ్యామ్ రావు .బత్తుల దుర్గ దాస్. సులువురి సురేష్. మహనీయులకు పూలమాలంకరణ చేయగా మహిళా నాయకురాలు జక్కుల భాగ్యమ్మ. జి నాగమణి. డీ జయమ్మ. దళిత రత్న పోతరాజు శ్రీనివాస్( జె బి ఎస్) ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల నరసింహ. ట్రెజరర్ మేకల రమేష్. వై రవి. రవికొమ్మే. పిఎస్ దత్త స్వరూప్ .మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులర్పించారు. ఆత్మగౌరవం తో జీవిస్తున్న దళితుల పై దాడులు సహించం డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన చిలకలగూడలో 13 వ వారం జ్ఞానమాల దళితులు ఆత్మగౌరవం తో జివించాడాన్ని జీర్ణించుకొలేక అధిపత్య వర్గాలు దాడులు చేస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు.డిబిఎఫ్ అధ్వర్యంలో ఆదివారం నాడు సితాఫల్ మండి అంబేద్కర్ విగ్రహనికి 13 వ వారం జ్ఞాన మాల వేశారు. అనంతరం తమిళనాడు లో దళిత విద్యార్థి అయ్య స్వామి బుల్లెట్ బండి నడపడాన్ని సహించని అధిపత్య విద్యారులు చెతి వెళ్ళను నరకాడాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ ఆధునిక యుగమని చెపుతున్న ప్రస్తుత కాలంలో సైతం దళితుల పై దాడులు చేస్తు అటవికంగా ప్రవర్తించడం సహించరానిదన్నారు. తమిళనాడు రాష్ట్రంలోని మనా మధురై లో డిగ్రీ చదువుతున్న దళిత విద్యార్థి అయ్య స్వామి తన బుల్లెట్ నడపడాన్ని జిర్ణించుకొలేక తన క్లాస్ మెంట్స్ అధిపత్య కులాల కు చెందిన వినొద్,పల్లరస్ తదితరులు పగబట్టి చెతివెళ్ళు నరకడం సభ్య సమాజానికి తలవంపు అన్నారు.ఈ సంఘటన పై డిబిఎఫ్ జాతీయ ఎస్సీ కమిషన్ కు పిర్యాదు చెశామన్నారు.నిందితులను కఠినంగా శిక్షించెవరకు ఆందోళన చెపడుతమన్నారు.ఈ దాష్టికాన్ని పౌర సమాజం, ప్రగతిశీల, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలన్నారు.

ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ నగర నాయకులు చీకొటి సుజాత,వెంకటమ్మ, కవిత,జ్యోతి, అనిత తదితరులు పాల్గొన్నారు మల్కాజ్గిరి చింతల్ బస్తి లో 6 వ జ్ఞానమాల ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా ఆరవ వారం చింతల్ బస్తీ, లో నిర్వహించారు. మల్కాజిగిరి. ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నీలం సతీష్, కుమారస్వామి, వెంకట్రావు, రామ్మోహన్, జస్వంత్, బాబాన్న, పటేల్ బాబు, జగ్ మహేష్,గణేష్,రాజు, మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.







